1969

# శ్రీ విలాసము



రచయిత


అంకా కృష్ణమూర్తి B. Sc., B. L.

[డిప్యూటి రిజిష్ట్రార్, హైకోర్టు.
బెంగళూరు.]



రాయల కళా పరిషత్ప్రచురణ.
మడకసిర.

# శ్రీవిలాసము

రచయిత

లంకా కృష్ణమూర్తి B. Sc., B. L.
[డిప్యూటి రిజిష్ట్రార్, హైకోర్టు,
బెంగళూరు.]

రాయల కళా పరిషత్ప్రచురణ.
మడకసిర.

సర్వస్వామ్య సంకలితము

ప్రథమముద్రణము 1000 ప్రతులు

మూల్యము
పైసలు 50

ముద్రణము
కవిరాజ ప్రింటింగ్ ప్రెస్ మడకసిర

# ప్రకాశకుల మనవి

గత 40 ఏండ్లుగా సారస్వతసేవాసంస్థగా వివిధకార్యక్రమము నిర్వహించుచు సాంఘిక వైజ్ఞానిక సాంస్కృతికాభివృద్ధికై మా రాయల కళాపరిషత్తు చేయుచున్న కృషి అందరికి తెలిసినదే.

రాయలసీమప్రాంతమున పేరెన్నికగన్న లేట్.రావుసాహేబ్ శ్రీ రొద్దం రాజారావుగారు పద్మశ్రీ కల్లూరు సుబ్బారావుగారు ఈపరిషత్తును స్థాపించి కవి పండితులనాదరించి ప్రోత్సహించిరి.

1929వ సంవత్సరము సెప్టెంబరు నెలలో స్థాపింపబడిన ఈసంస్థ దినదినాభివృద్ధిచెందినది. యథాశక్తి శ్రీకృష్ణదేవరాయల పట్టాభిషేకదినమున వార్షికోత్సవమును వసంత విజయోత్సవములను జరుపుచున్నది. ఈ ప్రాంతపురచయితలను ప్రోత్సహించుటకై వారివారిరచనలలో మాపరిష, ...క్రమునకుతగినరచనలను ముద్రించి ప్రచురించుటకూడ మా ఆశయము అమేరకు అనంతపురంజిల్లావారై మైసూరు హైకోర్టు డెప్యూటిరిజిస్ట్రార్ గాయుండు శ్రీలంకా కృష్ణమూర్తిగారు సర్వహక్కులతో పరిషత్తుకొసంగిన శ్రీ"విలాసము"ను ప్రథమపుష్పముగా ప్రచురింపగల్గితిమి

ఈ శతకమున "శ్రీ"యనిన మనపూర్వులే యర్థమునుగ్రహించిరో, నేడుకలియుగమున మానవులు దానికెట్టర్థముచేయుచున్నారో తెలిపి 'శ్రీ' యన, మనము గ్రహింపవలసినవిషయమును కవి తెలుపుచున్నాడు.

"పూర్వకాలంపు ఋషులు నిన్బుణ్యమూర్తి
సకల కల్యాణ గుణ వస్తు సముదయముల
కీశ్వరిగ నెంచిరమ్మ. అని తెలిపి,

"కాని కాలక్రమంబున గలిని దల్లి!
ధనముఖంబగువిభవమే త్వత్స్వరూప
మనెడు భావ ముదయించి సట్టుదోచు"

జననీ! నిన్నెరిగి మనం
బున నీతత్వమును లెస్స పొందించి జగం
బున ధర్మనీతి భక్తుల
మొనసినఁగామార్థ మోక్షములు నీవీవే"
అని ప్రార్థించెను.

శ్రీ కృష్ణమూర్తిగారుత్తరోత్తరమనర్ఘాలంకరణములతో భారతీదేవి నలంకరింతురు గాక. వారి నిస్స్వార్థ సాహితీ సేవకు మేమెంతయూ కృతజ్ఞులము.

పరిషత్కార్య కలాపములకు తోడ్పడుటకై మహకవి కలుగోడు అశ్వత్థరావుగారు నాకు సర్వ హక్కులతో దానమొసంగిన ముద్రణాయంత్రము మాకు చాల ఊరట కల్గించినది. వారికెంతయూ కృతజ్ఞులము.

ప్రతి సంవత్సరము కనీస మొక్క పుస్తకము నైన ప్రచురింప దలచినారము. మా కృషికి సారస్వతాభిమానులు తోడ్పడ వలయునని విన్నవించుచున్నాము.

తరావుకుంట భీమసేనరావు
పరిషదధ్యక్షుడు. ప్రకాశకుడు.

# శుభాశీస్సులు

## పద్మశ్రీ కల్లూరు సుబ్బారావు

శ్రీ లంకా కృష్ణమూర్తి గారు మా అనంతపురం జిల్లా వారు. వారు ఆంగ్లభాషలో పట్టభద్రులు. వారికి సంస్కృతాంధ్రము లయందు చక్కని పాండిత్యము, మరియు అందభిమానము అభినివేశమూ అనువంశికము. వారు భారతీయసంస్కృతిపై తమకుగల ప్రగాఢమైన విశ్వాసమును తమ రచనలలో పొందుపరచి ఆరచనలకు అసాధారణ శోభను కూర్చిరి.

వారి యీ "శ్రీవిలాసమున" "శ్రీ"శబ్దమునకు వేద ప్రతిపాదితమైన మహదర్థమును వివరించి తేటతెనుగులో సర్వసులభముగా వివరించిరి. వారి కృషి అమూల్యము.

వారు తమ గ్రంథ ముద్రణ కగు వెచ్చము నొసంగి అన్ని హక్కులతో ఆగ్రంథమును మా రాయల కళా పరిషత్తునకొసంగుట వారి నిస్స్వార్థ సాహితీ ప్రేమనుగ్గడించుచున్నది.

వారితోధికరచనలతో భారతినలంకరింతురుగాక. వారికి పరమేశ్వరుడు ఆయురాగ్యైశ్వర్యములనిచ్చి ప్రోచుగాక.

# భూమిక

ఈ పుస్తకముపేరు **శ్రీ విలాసము** ఇది యొక శతకము. దీనిని రచించినవారు **శ్రీ లంకాకృష్ణమూర్తి గారు** ఇందు కవి మకుటము నుంచలేదు. దీనిని కవి నేటికి 16 సంవత్సరముల క్రిందట శ్రీవిజయ నామ సంవత్సరము శ్రావణమాసమున లక్ష్మీదేవి వ్రతమునాడు ప్రారంభించి వ్రాసి సెట్లు వ్రాసుకొన్నారు. నాటికి ఈ కవి ఆంగ్లమున బి. యస్ సి. బి యల్ పట్టముల నందుకొని న్యాయవాదవృత్తి నెరపుచుండెను. వంశానుస్యూతముగా వచ్చిన వైదిక సంస్కార మాత్మగతమై వారిలో సహజ జాగృతి నంది దీప్తి నొసంగు చున్నదనుట నిర్వివాదాంశము. నేటికిని ఇతడు న్యాయశాఖలో హైకోర్టు డెప్యూటీ రిజిస్ట్రారువంటి యున్నత పదవిలోనున్ననూ ఈతనిలో భారతీయ సంస్కార మున్నతోన్నత ప్రతిష్ఠనంది స్థిరపడినదన్న నెంతేని ప్రశంసనీయము.

లోకమున " శ్రీ " యన్న సర్వసాధారణముగా డబ్బనియే అర్థము చేసికొన్నారు. ఈదృష్టితోనే " లక్ష్మి " దేవిని గురించి కామ్యవ్రతముల నాచరించుచున్నారు. కాని వేదమున నీ పదమునకుద్దేశించిన యర్థమువేరు. ఆయర్థమును వివరించుటకే యీశతకము ప్రవృత్తమైనది. కావున నిది ధర్మప్రబోధకమైన శతకము.

" శ్రీ " యన్న పూర్వులు చెప్పిన వివరణలు వేదమునందలి " శ్రీ " సూక్తార్థమును తెలుపుచున్నవి. "ధర్మమయీ యా ధార్మికేషు. విజ్ఞానమయీ యా విప్రేషు. పరాక్రమమయీ యా బాహుజేషు. సంపన్మయీ యా రాజసు సాహసమయీ యా శరారుషు కారుణ్యమయీ యా భక్తేషు కామకలామయీ పరిణేతరి, విజయ పతాకికా జనార్దనస్య జీవికా మకరధ్వజస్య, మాతా చరాచరాణాం, మహిషీ నారాయణస్య సమాలక్ష్మిత సౌభాగ్యదేవతా."

ఇందుకు అనువాదము

ధార్మికోత్తములందు ధర్మస్వరూపిణి
విజ్ఞానరూపిణి విప్రులందు
పృథ్వీశ్వరులయందు విక్రమరూపిణి
కారుణ్యమూర్తి భక్తాళియందు
చండకర్ములయందు దండస్వరూపిణి
విజయ పతాకిక విష్ణువునకు
ప్రేమమూర్తులయందుఁ గామకళామయి
పంచబాణునకును ప్రాణపదము

జనని సకల చరాచర సత్వములకు
కామితార్థమ్ములందించు కల్పవల్లి
పుణ్య సౌభాగ్యదేవత ముజ్జగముల
కన్నులకు విందు గొలుపుచుఁ గానిపించె

ఇదే పద్ధతిలో నీ కవికూడ "లక్ష్మి" దేవతా స్వరూపమును

దీనపోషణ ధర్మదీక్షితులగు నాఢ్యు
లగృహంబులఁ ధనలక్ష్మి వీవ
దేశ ధర్మావన దీక్షితులగు వీరు
లమనంబులఁ ధైర్యలక్ష్మి వీవ

విమల హర్షముచూడ్కి కమరించెడి స్వరూపు
ల శరీరముల రూప లక్ష్మివీవ
శిష్టరక్షణ దుష్టశిక్షణులగు ప్రభు
ల భుజంబులఁ శక్తి లక్ష్మివీవ

విశ్వకల్యాణవాంఛ సద్వినయమునఁ జె
లగు పండితులఁ శ్రుతలక్ష్మివీవ
జ్ఞానవైరాగ్య సంపన్న మౌనివర్యు
లకును గురియై పరగు మోక్ష లక్ష్మివీవ

అని వివరించెను

"ఆరోగ్యం భాస్కరాదిచ్ఛేత్ భూతిమిచ్ఛేద్ధుతాశనాత్ ఐశ్వర్య మీశ్వరాదిచ్ఛేత్ మోక్ష మిచ్ఛే జ్జనార్దనాత్ అను నభియుక్తోకి ననుసరించి మోక్ష ప్రదాతయైన విష్ణువు హృదయమున నిత్యనివానము సల్పు మోక్షలక్ష్మియే "శ్రీ"యని కూడ వివరించినాడు. మోక్షము వైరాగ్యమబ్బినగాని లభింపదు. కాన భౌతిక సంపదను ధర్మమార్గమున గడించి దానిపైవ్యామోహమును వదలి ధర్మమార్గమున తమ సంపదను వెచ్చపెట్టగలవారు మాత్రమే "లక్ష్మి" ని అర్థము చేసికొనగలరు. లక్ష్మియనుగ్రహము నకు పాత్రులగుదురని ఈశతకమున కవి నిరూపించెను

ఇందు కథాకావ్యములలోవలె ఇతివృత్తము రస పోషణములకు తావు లేదు. కాన తద్విషయకమైన పరిశీలన యీ శతకమునందుండబోదు. కవి తాను వివరింప దలచిన ధర్మ రహస్యమును సూటిగా, సులభముగా, అర్థవంతము లైన పదములతో, జాతీయములైన నుడికారముతో, హృదయంగమములైన లోకోక్తులతో వివరింపగల్గెను. ఇదియే శతకమునకు కావలసినది. ఈ గుణము లన్నియూ ఈ శతకమునగలవు. ఇంతకన్న కావలసినదేమున్నది.

శ్రీ లంకాకృష్ణమూర్తిగారు తమ శతకమును రాయల కళా పరిషత్తుకు సర్వ హక్కులతో దానమొసగుచు దాని ముద్రణకై డబ్బునుకూడ నొసగి తమ నిస్స్వార్థ సారస్వతసేవను సలిపిరి.

కవిగారు ఇతోధికమైన సారస్వతాభినివేశముతో నుత్తరోత్తరము అమూల్యములైన అలంకారములతో భారతీ దేవిని అలంకరించుటకు పరమేశ్వరుడు వారికి ఆయురారోగ్యైశ్వర్యముల నొసంగుగాక.

విద్వచ్ఛిరోమణి, సరసకవిరత్న, అభినవ నీలకంఠదీక్షిత
రూపావతారం నారాయణశర్మ
కళాపరిషత్కార్యదర్శి

రాయల కళాపరిషత్ప్రచురణము
ప్రథమపుష్పము—శ్రీ విలాసము

కవితాజ ప్రింటింగ్ ప్రెస్, మడకసిర

శ్రీః

# శ్రీ వి లా స ము

శ్రీయుతమైన భారతధరిత్రి సనాతన సంప్రదాయ ని
ష్ఠాయుత జీవి యొక్కఁడొక చల్లని వెన్నెల రేయిఁదోటలో
హాయిగఁ గూరుచుండి తన యాహ్నిక జీవన తాపమున్ శ్రమన్
బాయఁగఁ గొంత త్రోసి తన భావమునం దిటు లెంచె నిండిరన్ 1

జననీ, జీవన నిత్యయాత్రల సుఖ స్వాతంత్ర్య సంతోష రం
జన శాంతి ద్యుతి నిర్వృతి శ్రుతి ధృతీ స్వాస్థ్యాది సంపత్తతిన్
ఘనమౌ మోక్ష విభూతియున్ జనులకున్ జాలన్ బ్రసాదింప నీ
యనుకంపామయ దృష్టి కాక కలదే యన్యంబు శక్తిఁబిలన్. 2

దివ్యజ్యోతివి స్వప్రకాశకరితోద్దీప్తాఖిలాకాశమున్
భవ్యస్తవ్యవు నవ్యయస్థితివి శోభా సుందరాకార సం
సేవ్యత్వ ప్రభుతాదిక ప్రవిలస త్రిస్వమూర్తివో తల్లి. బా
వవ్యక్తంబొనరించు నీదు మధుర వ్యక్తిత్వమున్ నిత్యమున్ 3

కలవరమందినాఁడ బ్రతుకంగఁ గుటుంబముఁగావ నిత్యమున్
నలిపెడి కర్మజాలముల నాటికి నాటికిఁ బట్టు ప్రశ్నలన్
నిలుకడతో నెదుర్కొని వినిర్మలరీతిఁ జరింప శక్తియున్
నెలవుగ దాంతి శాంతి ధృతి నీతి వినీతియు నీయవే వెసన్ 4

శ్రీవి కృపారసార్ద్ర మృదు శీతల శీల హృదబ్జ భూషిత
స్త్రీవి నిరంతరంబు నిను జేరి భజించెడి నీదు పుత్రులన్
బోవిడువంగ న్యాయమె విభూతి ప్రభావము భాసురంబుగ
శ్రీవిసరంబులిచ్చి కడుఁ బ్రేమను బోషణ చేయు మెప్పుడున్ 5

చనిన దినాలె నేర్పె నొక చక్కని పాఠము. మాకదే మనన్
ధనమె భవత్స్వరూపమనఁ దప్ప — గుటుంబము గావఁ జేర వ
చ్చిన యతిథిన్ దగన్ దనుప శ్రీహరిసేవ నొనర్పఁ జాలు నా
ధనమును దృప్తి శాంతియు సదా ముదమున్ భవదీయ రూపమా 6

ధర వాంఛ నీయ మగుచున్
బరఁగెడి నేయే గుణంబు, వస్తువు, లోక
స్థిరతా శ్రేయో వృద్ధుల
కిరవయ్యెడుఁ దత్సమృద్ధియే నీవంబా 7

దీనపోషణ ధర్మ దీక్షితులగు నాఢ్యు
ల గృహంబులన్ ధన లక్ష్మి వీవ
దేశ ధర్మావన దీక్షితులగు వీరు
ల మనంబులఁ ధైర్య లక్ష్మి వీవ
విమలహర్షము చూడ్కి కమరించెడి సురూపు
ల శరీరముల రూప లక్ష్మి వీవ
శిష్ట రక్షణ దుష్ట శిక్షణులగు ప్రభు
ల భుజంబులఁ శక్తి లక్ష్మి వీవ

విశ్వకల్యాణ వాంఛ సద్వినయమునఁ జె
లంగు పండితులఁ గీర్తి లక్ష్మి వీవ
జ్ఞాన వైరాగ్య సంపన్న మౌనివర్యు
లకుఁ గూర్చై పరగు మోక్ష లక్ష్మి వీవ 8

పరమ పురుషుండు పరమాత్మ పరమవిభుడు
విశ్వవంద్యుడు విశ్వుండు శాశ్వతుండు
నయిన విష్ణుని ప్రియ భార్య వగుచు సతని
హృదయమున వెల్గుచుండు ప్రకృతివి తల్లి 9

అజుఁడు విష్ణువు శంకరుండమర విభుడు
మొదలుగాఁ గల దేవ సమూహమునకు
శక్తి చైతన్య భూతి విజయము లిచ్చు
దేవివోతల్లి నిన్ను నుతింపఁదరమె 10

మంగళము నీదురూపము
మంగళములు నీకృపాభిమానము లు కడున్
మంగళము నీదు ధ్యానము
మంగళ దేవతవు నీకు మంగళమమ్మా 11

అరుదుగ నబ్ధి కోయుభవ, యన్ను గుమారిక వై జనించి శ్రీ
హరికిని బత్నివైతి, కమలాలయ, పద్మనిభాక్షి, పద్మకే
సరవర వర్ణ, పద్మభావ సన్నుత, పద్మముఖాంఘ్రి హస్త, శ్రీ
కర కరుణాకటాక్ష మముఁ గావుము నిత్యముఁ బద్మ, పద్మజా 12

లావణ్యంబున సౌష్ఠవంబున సువర్ణంబున్ మృదుత్వంబు సం
భావింపంగ నలౌకికంబగు సురూపంబున్ బ్రకాశించు మై
దీవన్ భూషణరత్న కాంతులు, లస ద్దృఙ్మంద హాసంబులన్
దేవి త్వత్ప్రభుతా కృపాచ్ఛవులు సందీపించు విన్నెంచెదన్ 13

నీదివ్యంబగు రూపరాశి మదిలో నిల్పన్ క్షణంబైనఁ ద
ల్లీ. దోషంబులు మాసి మంగళమగున్ శ్రీమద్భవద్దివ్య భూ
షాదీప్తుల్ మదిసోకినన్ దమము నష్టంబౌఁ గృపాపూర్ణమౌ
నీ దృక్సేచన మిందు నందు నొసఁగున్ శ్రీ మోక్ష సామ్రాజ్యముల్ 14

తల్లి. నీకరుణన్ జనించిన ప్రమోదంబన్ పయోరాశిలో
ఫుల్లాబ్జంబు తెరంగునన్ వెలుఁగు నాపొల్పారు హృత్పద్మమం
దుల్లాసంబొసరన్ నిసున్ జలధి మధ్యోద్భాసి పద్మంబునీ
యుల్లున్ జేసి త్వదీయ మూర్తి నటె ధ్యానింతున్ శుభాకారమున్ 15

అమృత నిధివీచి డోలికా హైమపద్మ
నిలయ దివ్యాభరణకాంతి లలితమూర్తి
నమృతకరకోటి రమ్యాన్య నబ్జహస్త
దివ్య దృఙ్మందహాస విదేవి. తలఁతు 16

అరుణ మృదు తలములు, మనోజ్ఞ గుల్ఫముల్, ప్ర
భావిసారి నఖములు, సువర్ణ రత్న
నూపురాద్యలంకృతములు, నూత్న కాంతి
మూలములు నైన నీ పాదములను దలఁతు 17

మెరుఁగారు దివ్య వస్త్రపు
నెరులకు నంచులకు సిగ్గు నిలుకడలిడు సుం
దరరేఖ, సౌష్ఠవంబున
కిరవగు జానూరువుల లసింతువు తల్లి 18

అద్భుతానర్ఘ చిత్ర రత్నాంచితంబు
నీదు మేఖల హరిమధ్య, నీయురోజ
యుగ్మ మమృత కలశయుగ్మ మో సవిత్రి
సుందరాంస చతుర్భుజ శోభవమ్మ 19

కల్పలతావిలాస జనకంబగు బాహుచతుష్టయంబునన్
బొల్పగుచున్న హస్తముల ఫుల్లసరోజ యుగంబు, భక్త సం
కల్పద ముద్రయున్ సమధి కంబభయంబును ముద్రయున్ సదా
నిల్పి నిజప్రజాళి జననీ, పరిపాలన సేయుచుండవే 20

గంబు విలాసమూలమగు కంఠము బింబ ఫలప్రకాశమో
ష్ఠంబును మల్లె మొగ్గలకు సౌరు నొసంగెడి దంతపంక్తియున్
అంబుజరమ్యతాజనక మాస్యము సంపెగయైన ముక్కు శ్వే
తాంబుజకాంతులౌ కనులు సంబమనోజ్ఞత కే నిధానముల్ 21

సుషమా, నీదు విశాలనేత్రముల రోచుల్, పక్ష్మలాక్షీ, చల
ద్విభ్రాజిష్ణు విలోకనంబులు, సుధావీచీస్మితోద్భాసినీ,
శుభ్రోద్యద్రదనప్రభాపటలముల్ జోద్యంబులై పూరితా
శాభ్రంబుల్గ వెలుంగుఁగాదె జననీ యాద్యప్రభారూపిణీ 22

శ్రీకారంబులఁ బోలు నీదు చెవులన్ జెన్నారు భూషావళిన్
వీకన్ బుట్టి కపోల దర్పణములన్ వేమెట్టి లంఘించి బల్
జోకన్ నీల కటాక్ష మాలికలకున్ శుభ్రత్వమున్ జేర్పఁ బ్రో
వై కేల్సాచెడి దివ్యకాంతుల మదిన్ ధ్యానింతునెల్లప్పుడున్ 23

నిండుచందురుఁ దాకిన నీలమేఘ
ముల్లు పుల్లాంబుజంబున కమర ముసురు
మత్త భృంగంబులట్లు నీమధురముఖము
నంటు కుటిలాలకంబుల నంబ, తలఁతు 24

లక్షణవతి, నీనొసటన్
లక్షణముగ వెలుఁగుచున్న లలితతిలకమున్
మోక్ష స్వరూపిణీ, స
ద్రక్షిణి, వర్ణింపఁదరమె బ్రహ్మాదులకున్ 25

నవనవ కాంతిజాల జననక్షమ కోట్యుదయార్క శోభియై
యవిరళ చిత్రరత్న వివిధాద్భుతభంగి శుభప్రభావయై
దివిజుల లోచనంబులకుఁ దేరి సమీక్షణ సేయరానిదై
శివకరమౌ కిరీటమును శీర్షమునన్ ధరియింతు వెప్పుడున్ 26

మధుళోల మధుపసంతతి
మధుర రవంబెసఁగ మూగి మనసౌరంగా
మధువున్ గ్రోలఁగ వరలెడి
మధూక మాలన్ ధరింతు మానితరీతిన్ 27

ఎల్లలోకంబులఁ జల్లగాఁ గాపాడు
కరుణా కటాక్షముల్ కనుల వెలయ
బ్రహ్మాదిసురలకుఁ బ్రాణభూతం బైన
చిరునవ్వుముఖమునఁ జెలఁగుచుండ

హస్తముల్ నాల్గింట నభయంబు వరదంబు
ఫుల్లాబ్జయుగమును బొలుపుమీర,
దివ్యవస్త్రంబులు దివ్యభూషణములు
దివ్యమాలలు మేనఁదేజరిల్ల

మూర్తిమత్త నెసఁగు జగన్మూలశక్తి
యనఁగ బరమాత్మ దాల్చిన యాకురూప
మనఁగఁ జెలువొంది సొగర మందు నబ్జ
నిలయ యైయున్న నీ జననీ, తలంతు 28

నిర్మలజ్ఞాన పరిపూర్ణ, నిర్వికార,
నిర్మలానందనిలయను, నిఖిలశక్తి
మూల, నష్టసిద్ధ్యాది సంపూజ్యమాన
నిఖిల జంతుసంసేవ్యను నిన్నుఁదలతు 29

దివిజ గంధర్వ కిన్నర దితిజ నాగ
కింపురుష నర పశు పక్షి కీటవృక్ష
పర్వతాబ్ధీందు రవ్యుడుప్రముఖమైన
యచర చరసృష్టి సేవించు నమ్మనిన్ను 30

నిశ్చలంబైన మనసున నిన్ను జనని.
ధ్యానమొనరించి యావాహనాసనముల.
నర్ఘ్యపాద్యాదులొసంగి యధిక భక్తి
మానసిక పూజ లొనరింతు వీనిఁగొనుమ 31

ఎల్ల జగంబులన్ మనుచు నీశ్వరి. సంపదలిచ్చుతల్లి. నా
యుల్లమునన్ మహావిభవ మొప్పఁగ క్షీరములన్ దధిన్ గడున్
వెల్లని చక్కెరన్ ఘృతము తీయని తేనె ఫలోదకంబులన్
జల్లని గాంగ తోయముల స్నానము నీ కొనరింతు భక్తితోన్ 32

మా సంపత్తుల కీ వధీశ్వరివి కొమ్మా దివ్య వస్త్రంబులన్,
దాసుండెంతయు భక్తినిచ్చు నుపవీతంబున్, మహాభూషణ
శ్రీ సంఘాతముఁ జందనాక్షతలు, హారిద్రంబు, సిందూరమున్
శ్రీ సంపన్న సుగంధి పుష్పచయముల్ బ్రీతిన్ మనోదత్తముల్ 33

కమల భవాంబ. కోమల వికస్వర తోయజరాశి. మల్లికా
విమల మనోజ్ఞదంత. దరభిన్న సుమల్లికలన్. సుమాంచితాం
గి, మృదు సుమంబులన్, వదన కీలిత చంపక రమ్య నాసికా
సుమధుర వర్ణ సంగ్రథిత చంపక మాలలఁ బూజసేసెదన్ 34

పరమ సంప్రీతి ఘ్రాణ తర్పణము సేయు
పరిమళ దశాంగయుక్త ధూపంబు గొనుమ
దివ్య తేజస్స్వరూపిణీ. తిమిరనాశ
దీపమర్పింతు భక్తి సందీప్తి లెసఁగ 35

అన్నమయ మీజగంబెల్ల నన్న మమృత
మక్షయంబునౌ నీకృప. నన్నపూర్ణ
వమ్మ యఖిలంబుఁ దనియఁగ- నారగింపు
మమృత నైవేద్య మర్పింతు నధిక భక్తి 36

అంబా. విశ్వమయీ యనంత విభవోద్యన్మూర్తిసంస్ఫూర్తి నీ
బింబోష్ఠంబున రాగ మింపెసఁగ దేవీ పచ్చకర్పూరపుఁ
దాంబూలంబు గ్రహింపు మక్షయ మహాద్రవ్యప్రదా. స్వర్ణపు
ష్పంబుల్ గైకొనుమమ్మ మాయుడుత సేవల్ గొప్పగానెంచుచున్ 37

రాజాధిరాజరాజ్ఞీ
రాజముఖీ నీకు భక్తి రాజిల్లన్ నీ
రాజన మర్పింతు మనో
రాజీవమునందు నిల్పి రాజీవభవా 38

వేదమంత్రములకు నైన నీదు తత్త్వ
మపరిమితంబమ్మ యెన్నట్టు లవగమింతుఁ
గాని భక్తి కగమ్యవు కావు తల్లి
భక్తి నర్పించు మంత్ర పుష్పంబుఁ గొను మ 39

విశ్వపు మూలశక్తిఁ బృథివీగ్రహముల్ గ్రహరాశి తారకల్
శాశ్వతమౌ ప్రదక్షిణము సల్పుచునుండును గాదె నీకు వి
శ్వేశ్వరి. మా ప్రదక్షిణము నేమన. వేదజమంత్రకాక. పు
ప్రాశ్వాసమ్ము కైనఁ గొనుమమ్మ ప్రదక్షిణముల్ గృపేక్షణా. 40

ఈ ప్రపంచమునందుఁ జరించువాళ్ళ
కీ ప్రదక్షిణ మపవర్గ నిష్ఠ నిశ్చ
లాంగ సాష్టాంగమౌ మొక్కటంచుఁ దలఁతు
నాదు సాష్టాంగముల్ గొను మాదరమున 41

దేవి, నీకృప నీజగంబున నరుల్, తిర్యగ్గ్రాజంబులున్,
భావింపంగ సమస్త భూతములు, సోపైదేవయోనుల్, సుఖ
శ్రీ విభ్రాజితులై సదాముదమునన్ జెన్నారుదుర్గాక, ఓ
మా: విశ్వంభర సర్వసంపదలకిమ్మై గ్రాలెదున్ గావుతన్. 24

ముత్యాలపేరులు పః ద్దుగానంచున
    వ్రేలాడు దివ్యమౌ వెల్లగొడుగు
బట్టిని సురువులఁ బరిహసించెడి దివ్య
    చామరంబుల వీతు శ్రమము వాయ
నింపుగా సంగీత నృత్యంబులఁ గొల్తు
    దుష్టిఁ నిఁ మోతునాందోళికనిడి
అంబ యశ్వారోహణంబు గజారోహ
    ణంబు సర్పింతు మనంబు తనియ

వేదశాస్త్ర పాఠముల విన్పింతునమ్మ
బహుపురాణ పంచాంగ శ్రవణముతోడ
రాజదేవోపచారముల్ ప్రథితభక్తి
శక్తిగలయంత జరిపెద రక్తిగొనుమ 43

న్యూనతల నెంచ కీసా
మానస పూజఁ గ్రహింపుమా, సర్వముఁ ద
ల్లీ. నీకర్పింతును ని
సూనుఁ మన్నింపు తప్పు చూడక యెపుడుఁ 44

సద్గుణముల వెలయు చాముండికిఁ గాను
పించి గాఢభక్తి ప్రియముల నిడి
నెగడుచుండు నిన్ను నిత్యంబుఁ దలఁచెదఁ
బరమ శివనుత పుణ్యాప మహిత 45

అమృతముఁ గామధేనువులు నప్సరసల్ శ్రీ కల్పద్రుమసహం
బమర గజాశ్వముల్ బుధగణార్చిత, సోదరతన్ రహించ సం
ప్రదమునకుఁ బుత్రివై హరికిఁ దద్దయుఁగూర్పు సతీలలామవై
యమిత ధనేశ్వరీ త్రిభువనాంబ, నినున్ గొనియాడ శక్యమే! 46

కలశాంబోధి జనించినప్పుడె మనఃకంజంబునన్ దల్చి.యీ
జలజాతప్రభవాండ మిల్లనుచుఁ దేజఃపూర్ణ సూర్యేందు మం
డలమున్. చుక్కలు. దివ్వెలంచుఁ బనియున్ నాల్గున్ జగంబులే గను
జెలువౌ భాండములంచుఁ,శౌరిఁ బతిగాఁ జేకొంచితే చిన్మయా! 47

ఓ జగదేకరాజ్ఞి! పరమోత్సుకతన్ సురలెల్ల దుందుభి
శ్రీ జయనాద నృత్యములు సేయఁగ నీకు సుపద్మపంబు లం
భోజ పరాగ మిశ్రిత సముజ్జ్వల శుభ్ర పయోధి పైకమున్
రాజిత రీతి నల్పనెడ రాజిల నీ విభవంబు నెంచెదన్ 48

జనని. నీతోడిమూర్తు లౌశైలపుత్రి
ఖ్యాతులే నీకుఁ బోనాడు పడఁతులమ్మ,
రూప విద్యా విరాజితు లో పురాణి,
పుష్పచాప విరించనుల్ పుత్రులమ్మ ౪౯

నారాయణి. వైకుంఠము
నారాయణ రమ్య హృదయ నాళీకంబుల్
నీరజము. నీరరాశియు
నీ రమ్యపు నెలవులగుచు నెగడెడిఁగాదే ౫౦

విశ్వ రుచిరతామూర్తి!
విశ్వప్రాణ ప్రమోద విమలస్ఫూర్తి!
విశ్వ మధురతా కీర్తి!
విశ్వంబెల్లన్ భవన్నివేశము కాదే! ౫౧

ఓ సమచిత్త! లోకమున నుండెడి జీవులకెల్ల జీవనో
ల్లాసము లెంచిచూచ విమలంబగు మానసమున్ సృష్టి ద
క్షి! సమరీతి నీయతుల లీల రచించితివమ్మ. పంకజ
శ్రీసుమనోజ్ఞ. సంమథన శీల లసద్విబుధాళిసాధితా ౫౨

నీలపు టాకసంబు, శశి నీరజమిత్రులు, ఋక్షసంఘముల్
నీల ఘనాళి, వర్షముల నీరము, నిమ్నగలున్ మహోదధుల్
నీలపు సస్యరాజి, కమనీయవనంబులు శాద్వలంబులున్
నీలగళాది పక్షులును నీరజముల్ నినుఁజూపు నిత్యమున్ 53

విరిసిన మల్లె మొల్లలను బేరగు జాజులుఁ దియ్యతేనియల్
గురిసెడి యిప్ప పూవులను గొజ్జగలన్ గనుఁ మెత్తనయినయా
దిరిసెనపూల నందమున దీటు నెరుంగని తమ్ములన్ గడున్
బరపగు కమ్మతావులను బంచెడి సంపెఁగ లందునుందు చూ 54

మింట గుంపులు గూడి మెల్లగా నేతెంచి
కారుమొగిళ్ళు బల్నీరు గురియఁ
బొంద్దెండలన్ జందురుండు వెన్నెలఁగాసి
పవలు రేయియు బల్మి నవకము నిడ
సల్లసల్లన గాలి యురుదెంచి సోకుచు
నొడల గగుర్పాటు పొడమఁజేయఁ
జెనకై తిరుగాడు తేంట్లు పూవులఁ బ్రాకి
పుప్పొడుల్ సేర్చి చూల్పొడముఁ జేయ

మొలకలై చెట్లుఁ దీవలై బలిసి, పూచి
కాయలును బండ్లుగాచి యక్కరగఁ దమ్ముఁ
జేరవచ్చిన పిట్టల కారగింప
బెట్టుసతవులు నీకున్కిపట్టు గాదె? 55

జలజల వేగ వేగ దివిజారి ధరణబడు వాననీటిబొ
ట్లులు తుంటి నేలఁగప్పి వడి డొంకులు వంకలుపారి, పిల్లకా
ల్వలు మరిపెద్ద కాలువలు వాగులు నేర్గు నదీ నదాలునై
కలకల శబ్ద వైభవము గాంచుట నీ విభవంబుఁ జూపదే? 56

కల కలకలముల పక్షులు,
జలజల జలములను బారు ఝషలు, సరసులో
పలఁబలపల విచ్చెడి మం
గళకళగల తమ్మి లిమ్ముగా నీరూపౌ 57

ఖనిజసంపద, వనరాజులును, వనీత
టాక వాపీ సరస్సు లస్తోక సస్య
సంపదయు, సర్వసంపూర్ణ జనపదములు
రమ్యమౌ ధర రత్నాకరంబు నీవ 58

ధాన్యము, వస్త్రముల్, పసులు దారగృహంబులు ధర్మకర్మ సం
మాన్య ధనంబులున్ గుసుమ మాలలు భూషణముల్ సువస్తువుల్
కన్యలు వైదువల్ ప్రజలు లాలిత బాలురు సజ్జనుల్ సు రా
జన్య వదాన్య లాదిగను సర్వము నీదు స్వరూపమే కదా! 59

శాంతి ముదము సత్య సంధత ధైర్యంబు
దమము తృప్తి సమత దైవభక్తి
ఊతము విశాలబుద్ధి ధర్మశ్రద్ధ
మున్నుగాగ సుగుణములును శివ 60

ప్రతిభ కవిత వాక్పటుత కార్య కౌశల
మంబ, కళలయందు నభిరుచియును
వైభవంబు విద్య రూపంబు శక్తియు
నీదు రూపులుగ గణింతునేను 61

జనని ధరాతలంబున నిజప్రజసౌఖ్యము గోరి నీవు శో
భనత రహింపగా కలయు వస్తువులెల్ల సమర్చినావు పొం
దునను బరస్పరత్వమున దోషున నెల్లరు సౌఖ్యవంతులై
మనుము రటందు నెంచి పరమంబగు సౌమ్యము కామితంబుగా 62

అమ్మా దేహముఁ గష్టపెట్టి తమ యాహారంబు నార్జించి చి
త్తమ్మారన్ భుజియించి విశ్రమజ మోదంబందుచున్ బ్రాణులున్
సన్మాన్యత్వమునన్ జెలంగుట భువిన్ సౌజంబు సామాన్యమా
నిమ్మార్గంబునఁ గాక యన్య గతులన్ శ్రీ నీ కృపన్ గందురే? 63

కాని జగదేకరాజ్ఞి లోకమున నేడు
కష్టపడుటయు సుఖములు గలుగుటయును
బలువిధంబుల విపరీత భావమొందె 64
నీదునాజ్ఞల నరులు మన్నింపకైరి

ఆశ దుష్కామములును మదం బధికలోభ
మిథ్య స్వార్థపరత్వంబు హీనబుద్ధి
నైచ్యమసహనత క్తిశహీనత యనీతి
భీతులున్ భువి గట్టిగా వేరుదన్నె 65

ఈ విషవృక్ష సంతతి జనించిన తిక్త ఫలంబు లాకులున్
బూవులు నెన్నియో కలవుపో జగమెల్లను గ్లేశపాశముల్
చావు మనోవికారము నశాంతియుఁ బేదరికంబు మున్నుగా
నావరణంబు సల్పెఁ బరిహారమె దీనికిఁ దోచదమ్మరో! 66

ప్రజల సనీతి పెంచుటకు భాషమునన్ గడురోసి దైవమున్
యజన విహీనమౌ జగతి కక్కట యాధృతి వృష్ట్య వృష్టులన్
రుజన రసాప్రకంపన మరుద్వ్యతిరేక ముఖంబులైనక్రే
కజిల జాల జాలముల జాల ప్రయాసము నియమించుడునే? 67

విజ్ఞానప్రద దైవసృష్టి కృతముల్ ప్రేగైన మానుష్యపున్
విజ్ఞానంబున మార్చ యత్న పడునీ విజ్ఞ ప్రపంచంబె లో
కజ్ఞానంబోక యింతలేక తమలోఁగయ్యాలలో నుండె నీ
యజ్ఞానంబు నిఁకేమనంగ జననీ!. యాంతర్యమున్ జీల్చెడిన్ 68

రాష్ట్రములు జాతులును సుపరాష్ట్రములును
మతములున్ సంఘములు ధరాపతులు ధనికు
లాదిగానెల్ల చోట్లనమ్మా విభేద
బుద్ధులున్ యుద్ధములె కాని పొందులేదు 69

కలహములన్ బలిష్ఠులును గల్గినవారు నుపాయశాలురన్
బలము ధనంబు బుద్ధి తమ పంతము దీర్పగ వెచ్చపెట్టుచ
గ్గలముగ ధర్మపద్ధతినిగానక దుర్బలనిర్ధనాదులన్
గలవరపెట్టుచుంట తమ కార్యమధర్మ మటంచుఁ జాటదే. 70

బలధన బుద్ధ్యాదుల శ
క్తుల చిత్రచ్ఛవుల శుభగుణధర్మ పటం
బిలలో నిజ స్వరూపము
వెలిపుచ్చగ లేకయుంట వెరగగుఁ దల్లీ! 71

కలవారు బుద్ధిమంతులు
బలవంతులు ధనము బుద్ధి బలములఁ దల్లీ!
సలుపక పరోపకారముఁ
దలతురు తమ సాటిగా రితరులంచు మదిన్ 72

ధనమె పరమార్థమనుచున్
ధనదాస్యతఁ గనికరంబు దయమాని సదా
ధనమార్జింపగఁ జూతురు
ధనములుగలవార లెవ్విధంబుననైనన్ 73

శక్తులగు సజ్జనాఖ్యులె
రక్తులు గారైరి దీనరక్ష దురాశా
సక్తుల చేతలనగు వి
వ్యక్తుల కష్టములఁ జెప్పసాధ్యమె తల్లీ! 74

ఎప్పుడో విధిలేక నప్పుసేసినసద్ది
పెరుగుచుండగఁ దీర్ప వెరవు లేక
ఋణదాత కోరినరీతిఁ బత్రంబుల
వ్రాసియిచ్చుచు వాని దాసులగుచు
కొనకు వాడాస్తులెల్లను దోచుకొనిపోవ
నాలుబిడ్డల సౌకవీలుగాక
కలవరమందు కంకాళ రూపులఁ జూడు
మమ్మలక్షల కొద్ది యగపడెదరు

మేని చమటలూడ్చి పూనిక సేవింప
గూలియివ్వ తిట్టుకొనెడివారి
యిడుగు లాశ్రయించి కడుపుకై మానంబు
వీడి బ్రతుకు వారిఁ జూడుతల్లి!

ఎంగిలాకుల గతిహీనుఁడు తినబోవ
గుక్కలీడ్చుకపోవఁ గుమలుటయును
భిక్షుకుండాకటి పెల్లునఁ జేజాచి
తిట్లను పెట్లను దినుచునుంట

నిరుపేదగాఁ జూచి నీచమౌపనులకు
వారువీరును వృథా పంచుచుంట
పేద నెవ్వరుగన్నఁ బెడ మొగంబును బెట్టి
కసరుట నవ్వుటాగ్రహముపడుట

కక్షలనుగట్టి పోటరుల్ గ్రామములను
పేదలనమాయకుల పలుబాధలొంద
జేయుచుండుట లాగిగా క్షితినిఁ దల్లి!
హృదయ దాహముల్ గలవెన్నియేని 76

ధనికుడు నేరముఁ జేసియు
ధనమున నొక్కొక్క వేళఁ దప్పించుకొనుఁ
ధనహీనుండొక్కొకపరి
తనయెరుగని పాపమునకుఁ దగిలింపబడుఁ 77

అంబ! యెందుఁ జూచినగాని యాఢ్యుడన్న
గౌరవంబునఁ జూతురు కడకతండు
చిల్లిగవ్వయు వెచ్చము సేయకున్న
కడు నుదారుడయ్యెను బేద కనడు ఘనత 78

ధనికులు, తల్లి! నిర్ధనులఁ దమ్ముల రీతిగఁ జూచు రెంతయున్
మనమున గర్వమందుచును మాసిరిగారని తూలనాడుచున్
గినలుచుఁ గేలిసేయుచునుఁ గష్టము పెట్టుచు కంటనీరు పె
ట్టినఁ గృపలేకయుండుట గడింది విచారము రేపదే మదిన్ 79

దీనికినెల్ల మూలము మదిన్ దలపోసిన లోకమందుఁ ద
ల్లి సను లాధనంబునకు లేని ప్రధానత నిచ్చియుండుటే
యౌనని తోచు లోకులు ధనార్జనమే గురిచేసి సద్గుణ
శ్రీని భజింపరైరి యుకజీవనశీలము లెట్లు చక్కనౌ? 80

ధనమును లోకయాత్రకుఁ బ్రధానము కాని ధనంబె సర్వమం
చనుటయు తప్పు దానికయి యక్రమ మార్గము పట్టకూడదా
ధనమునకంటె నెంతయుఁ బ్రధానములౌ సుగుణంబులెల్లరుం
బనుపడి సేకరింపవలెఁ బద్మజ! నీకృప లోకమందునన్ 81

ధనమునకెల్ల నీశవయి తద్దయు సన్నుతిగన్న తల్లి! ధ
ర్మనయ సమార్జితత్వమునఁ గ్రాలి కుటుంబముఁ గావఁ జేరవ
చ్చిన యతిథిన్ దగన్ దనుప శ్రీహరి సేవ నొనర్పఁ జాలునా
ధనము భవత్స్వరూపమగుఁ దావక రూపమె? యన్యవిత్తముల్ 82

పూర్వకాలంపు ఋషులునీ పుణ్యమూర్తి
సకల కల్యాణగుణవస్తు సముదయముల
కీశ్వరిగ నెంచిరమ్మ యశాశ్వతమగు
నట్టి ధనమునకే కాదు యతులకాంతి 83

కాని కాలక్రమంబుగఁ గలిని దల్లి!
ధనసుఖంబగు విభవమే త్వత్స్వరూప
మనెడు భ్రాంతియు నుదయించి కల్లు దోచ
కవులు భ్రమసిరి యందందు కల్పనలకు 84

నీదు సత్యస్వరూపంబు నిఖిల జనని
యాత్మ నెరిగిన నీకంటె నన్య మెద్ది?
నీకృపాలేశ పాత్రుడై నెగడెనేని
ఇహపరంబులఁ గోరంగ నేమి కలదు? 85

సద్గుణ వివర్ధకంబులై సన్నుతంబు
లగును నీకృపఁగల్గిన యట్టి విభవ
సంపదలు. దుర్గుణంబుల బెంపుసేయు
సంపదయు లక్ష్మికాదె నిశ్శంకముగను? 86

ఇట్టియలతిఁ మూలమును నిర్ణమున్నత్యపు మార్గముందుగా
[illegible] కంబ మేలు మే
[illegible] వాసము చేసిన నేమి వచ్చెడిన్
[illegible] శ్రమఁ గొంచి మఱిచిన నేమి తక్కువౌ? 87

అక్క! పేదలయందు లేని సుగుణౌదార్యమ్ము లద్దాఢ్యులన్
గల్గన్ పోవునె? నిక్కమున్ గనుటకున్ గొర్కెన్ నిజాంతశక్తితో
మల్లంబందున బాహుసేవలను ని యుద్యన్మహత్వంబులన్
చెల్లంబో నటులందు పేదలను బృథ్విన్ లేవు సామగ్రులున్ 88

పేదలు సద్గుణాఢ్యులయి పేర్మిఁ జెలంగగలేరొ నిత్యసం
పాదముతోడ వారలను మున్గక కష్టముచేసి యైకమ
త్యాదులు గల్గి యెప్డు పరమార్థమునెంచుచు నీతితోడ ని
మ్నోన్నతి [illegible] లెరుంగని మెలగు జీవన సౌఖ్య మందరే? 89

అహహ! పేదల జీవనంబు కరుణా సంయుక్తమై ప్రేమమ
గ్నమ్మై యార్ద్రసహానుభూతి భగవద్భక్తిప్రదంబై తపో
జనకంబై, యుభుక్తి కర్మఫల సుజ్ఞానావహంబై, నిరం
జనసేవ్యంబగు పారమార్థిక మనీషా పోషకంబౌ గదే! 90

నిన్నారాధన సేసి భక్తి నలుపన్. నీ సుస్వరూపంబులన్
గన్నారన్ గన, ధ్యానమున్ సలుప నీ కల్యాణ మూర్తిన్ రహిన్
విన్నర్పింపగ నీ ప్రసాదము గనన్ నిన్నుండ హేమాంబరా
వైన్నత్యంబులె యుండగావలెనె? లేవా వేరు సద్వస్తువుల్? 91

పసిగి యందందు గూర్చిన ప్రాతవస్త్రమై
నను డెల్లగ నుతికికొని ధరించి
పలుచోట్ల సొక్కులు పడిన పాత్రలేయైన
డెల్లగాఁ దోమి లో మల్లసిల్లి
కుటుచనౌ తాటాకు గుడిసెయే యైనను
నలికి ముగ్గులు వెట్టి చెలువు మెఱయ
సొమ్ములే లేకున్న శుభకరంబుగ హరి
ద్రాకుంకుమాదులఁ దాల్చి మేన

దళ కుసుమ ఫల తోయముల్ తులసినైన
నీకు నర్పించి భక్తితో నిరల శుభ ము
దార్ఢ్యముల నీదు రూపుగా దలఁచు గృహిణి
నీమదికిఁ జాల గూర్పదె సకల శుభము! 92

ధర్మమార్గంబును దప్పక కష్టార్జ
నము సేసినట్టి ధనంబు కొంచె
మైన దక్కిన పురుషార్థములకు దాని
నుపయోగ మొనరించు చెపుదుఁదల్లి

తల్లిదండ్రుల మిమ్ము దద్దయు భక్తి ల
క్ష్మి విష్ణులను నాకుఁ బావుఁగాంచు
నీటి నైన నొసంగి నింగిని విగ్రహ
వృక్ష తీర్థాదుల వెలయు మహిని

ధ్యానమొనరించి పూజించి యఖిల సృష్టి
మంగళంబగు నీకళామహిమఁజూచి
జ్ఞానమానందమును నొందు సద్గృహస్థుఁ
డమల! మన్నించవే నీవు కరుణతోడ 93

రవి శశి భాగ్ని విద్యుదభిరామరుచుల్ భువియంబు దాబ్ధులున్
ప్రవిమల మౌ విహాయసము వాయువు స్థావరజంగమంబులున్
దివిజులు నాదిగా గలిగి దేవి! మనోహరమైన సృష్టి నీ
వివిధ మహాద్భుతంబయిన పేరిమిఁ జూడను పేద పేదయే? 94

సాగరపుత్రి శ్రీహరికి జాయ జగానికి తల్లివైన నీ
త్రిగుణ దివ్యమూర్తియును సృష్టి విభూతిమదూర్జితంబులై
బాగుగ దోచు నీకళలు భావన ధ్యానము సేసి జ్ఞాన వి
ద్యాగరిమంబు శాంతియును హర్షము బొందగలేదె పేదయున్ 95

జననీ! నిన్నెరిగి మనం
బున నీ తత్త్వమును లెస్స పొందించి జగం
బున ధర్మనీతి భక్తుల
మెసనిసిన గామార్థ మోక్షములు నీ వీవే? 96

తల్లీ! నీకరుణన్ సువృష్టియగు గాతన్ దైవికోత్పన్నబా
ధల్లేకుండెడిగాక చౌర్య రుజనోత్పాతంబు లీతుల్ ప్రజన్
ద్రుళ్ళంజేయక యుండుగాక ధరయున్ దుర్భిక్షమన్ మాటలే
కెల్లప్డున్ బహుసస్య సంపదలతో నింపారెడిన్ గావుతన్ 97

ప్రజలున్ రాజులు ధర్మబుద్ధులయి కర్మ శ్రద్ధులై సంపదల్
పూజయున్ విద్యయు శాంతి హర్షసుగుణోల్లాసంబులున్ జ్ఞానమున్
త్రిజగన్మాత! సహోదరత్వమును భక్తి శ్రద్ధలున్ నీపదాం
బుజ సేవల్ ద్యుతి యాయువున్ వెలయగా బొల్పారుదుర్గావుతన్ 98

పేదరికంబు వెళ్ళది వివేకము నాపు దురంత చింతలన్
బాధల పెట్టు బొట్టికయి పొట్ట మొనర్పగ జేయు దివి ద
ర్గ్ర! దయతో వేగ పెకలించి సముంచిత సంపదుత్స వా
ప్తాదులతో సముజ్జ్వలగ నిలన్ దగ బెంపు శుభావహమ్ము తంబునన్ 99

ధనకనకాదుల జనుల దురాశా ప
    దులగాక దస్యువుల్ క్రమములను
నై పరహిత బుద్ధులై ధనికత్వమే
    పరమార్థ మని తలపక ధనంబు
గలిగిన గష్టంబు కలుగకున్నను భేద
    మును పొంద కెంతయు ముదముతోడ
సమబుద్ధి గల్గి ద్వేషమును మాత్సర్యంబు
    గలుగక కలహముల్ తొలగి తల్లి!

విశ్వకళ్యాణవాంఛులై విద్య నేర్చి
దుష్ట పద్ధతులను వీడి దురితములను
జేసు [illegible] ధృతితో [illegible] సేయు
గ్రహ [illegible] రమ్ము కరుణ! 100

జ్ఞాన యోగ భక్తి సరణుల నిష్కామ
కర్మ మార్గమునను ధర్మపరత
మెలగి యుండునందు మేలును గను ధీరు
లుగ నొనర్పుమమ్మ జగతి జనుల 101

సుందర మందహాసరుచి సుందరమౌ కరుణావలోక సం
బంధముఁ జూపునట్టి వదనాంబుజముల్ మకుటాద్యలంకృతుల్
సుందర దివ్యశక్తులునుఁ జోద్యములై విలసిల్లు తల్లి! యో
యిందిర! విష్ణుపత్ని! కనుపింపుము కన్నులు మూయ విచ్చినన్ 102

ఆదిలక్ష్మి! నీవ అన్యవు వాగ్దేవి
నీవ భూమిజాత నీవ రుక్మి
ణివి గదమ్మ తల్లి! నీమహిమల్ నుతి
సేయ నెంతవాడఁ జిత్స్వరూప! 103

పున్నెముల సరులబొమ్మా!
వెన్నుని యిల్లాల వగుచు వెలసెడి కొమ్మా!
విన్నన్ మ్రొక్కెదమమ్మా
పున్నెములను సిరియు బుద్ధి ముక్తియు నిమ్మా 104

నమస్తే త్రిజగ ద్వంద్యే నమస్తే విష్ణుసుందరి!
నమస్తే త్రిగుణాతీతే, నమస్తే భక్త రక్షిణి 105

జగదుదయ విధాత్రీ, సర్వసౌఖ్యప్రదాత్రీ
సుగుణ సుగతి దాత్రీ. క్షోణిచక్రాధినేత్రీ,
నిగమ వినుతకీర్తి నిర్మలానందపూర్తి
విగతసురనరార్తి, విశ్వసౌందర్యమూర్తి 106

పద్మవాస. పద్మజాంబ, పద్మనాభ కామినీ
పద్మవర్ణ, పద్మనేత్రి, పద్మజేభగామినీ,
పద్మహస్త, పద్మమిత్ర పద్మశత్రులోచనా
పద్మపాద పద్మరమ్య పద్మబంధమోచనా! 107

మంగళము నీదు సర్వము
మంగళముల జగతికిచ్చు మాతవు నీవే
మంగళము లిమ్ము కరుణా
మంగళదేవతవు నీకు మంగళమమ్మా 108

ఇది లంకావంశ పయః పారావార రాకా సుధాకర దుర్గాలక్ష్మీ వెంకట రామార్య పుణ్యదంపతుల ద్వితీయ పుత్రుడు బుధజన విధేయుడు కృష్ణమూర్తి విరచితంబైన "శ్రీవిలాసము" సంపూర్ణము.

| పద్యం సంఖ్య | పాదము | ఉన్నది | ఉండవలసినది |
|---|---|---|---|
| 1 | 1 | సనాతన | సనాతన |
| 2 | 2 | ధృతి | ధృతి |
| 3 | 2 | సద్యయు | సద్యయు |
| 5 | 3 | భాసురంబుగ | భాసురంబుగా |
| 12 | 3 | పద్మ భావ | పద్మభవ |
| 54 | 2 | మెత్తనయిన | మెత్తనైన |
| 59 | 4 | సర్వము | సర్వము |
| 61 | 2 | రుచియను | రుచియును |
| 65 | 1 | ములును | మఱను |
| 76 | 1 | గుమలు | గుములు |
| 76 | 4 | దాహముల్ | దాహకముల్ |
| 92 | 2 | పాత్రలే | పాత్రలె |
| 92 | 1 | తులసినైన | తులసివైన |
| 100 | 3 | భేద | ఛేద |
| 104 | 1 | సరుల | సిరుల |